క్లుప్తంగా

నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులతో రఘువీర్, విజయలక్ష్మి

మలక్‌పేట: పాఠశాల పూర్వ విద్యార్థి, వాసవీ ఎంబీఏ కాలేజీ ప్రిన్సిపాల్ కూన రఘువీర్ బుధవారం మలక్‌పేట హైస్కూల్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం విజయలక్ష్మి, పాఠశాల హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదల విద్యార్థుల చదువులకు చేయూతను అందించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు.

శుభాకాంక్షలు



మహేష్‌కుమార్‌గౌడ్‌తో కోట్ల శ్రీనివాస్

సైదాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను యాకత్‌పురా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ ఆయనను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబర్ 17ను తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న యోగేశ్వర్‌రెడ్డి

హస్తినాపురం: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరంగా మారిందని టీపీసీసీ అధికార ప్రతినిధి వెదిరే యోగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటికీ వేలాది కుటుంబాలకు వైద్యంలో ఆర్థిక సాయం అందుతుండటం ప్రజాసేవ పట్ల వైఎస్ఆర్‌కు ఉన్న దూర దృష్టికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. హస్తినాపురం ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ బండారు శ్రీశైలం కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.37,500ను బుధవారం యోగేశ్వర్‌రెడ్డి అందజేశారు.

రక్తదానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న మిద్దెల జితేందర్

చంపాపేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. బుధవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో ఎస్ఎన్ కార్ డెకోర్ నిర్వాహకులు ఏమిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతల నుంచి సేకరించిన 500 యూనిట్లను మలక్‌పేటలోని రక్తనిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ వాజిద్, మైకబండి సురేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



పనుల శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్

నాగోలు: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సూచించారు. బుధవారం నాగోలు డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో రూ.12.20 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ సింహారెడ్డి, రామ్, మురళి, సుబ్బారావు, కృష్ణ, నవీన్, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న నవజీవన్‌రెడ్డి, లచ్చిరెడ్డి

చైతన్యపురి: మన భారతీయ సంప్రదాయంలో శిల్ప కళ, నిర్మాణ కళ, యంత్ర శాస్త్రానికి ప్రత్యేక స్థానం ఉందని, వీటి ఆరాధ్యదేవుడు, దేవశిల్పి, దివ్య నిర్మాణ కారుడు శ్రీవిశ్వకర్మ మహర్షి అని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరిగింది. దిల్‌సుఖ్‌నగర్ మధురాపురి కాలనీలోని స్వర్ణకార వీధిలో నిర్వహించిన యజ్ఞంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాభారతంలో పాండవుల సభ, రామాయణంలో పుష్పక విమానం, ఇంద్రలోకంలోని అమరావతి ఇవన్నీ విశ్వకర్మ మహానుబావుడు సృష్టించినవే అన్నారు. హోమం అనంతరం చైతన్యపురి, కొత్తపేట, ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు మీదుగా విశ్వకర్మ ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు సామరంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి పాల్గొన్నారు.

మన్సూరాబాద్: హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్‌కాలనీ కమ్యూనిటీహాల్లో బుధవారం శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో బోడ్డుపల్లి బాల బ్రహ్మాచారి రూ.50,116లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగొని లక్ష్మీప్రసన్నగౌడ్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి యజ్ఞ కమిటీ అధ్యక్షుడు కందుకూరి ఉదయ్‌చారి, ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.

అయ్యప్ప కాలనీలో...

నాగోలు: నాగోలు డివిజన్ బండ్లగూడ అయ్యప్ప కాలనీలో బుధవారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవంలో భాగంగా గణపతి పూజ, పుణ్యావా వాచనం, దీక్షా కంకణధారణ, అఖండ స్థాపన, ధ్వజారోహణం కలశస్థాపన, శ్రీ గాయత్రీదేవి పూజ, శ్రీ గోవిందమంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపు చేశారు. పూజల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అయ్యప్పనగర్ కాలనీ అధ్యక్షులు నర్సింహచారి, లక్ష్మీ జగదీశ్వరి, శశికల, కృపాచారి, రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి, నాగోలు అధ్యక్షులు తూర్పటి చిరంజీవి, సతీష్ పాల్గొన్నారు.



చిన్నారులకు జ్ఞాపికలను అందజేస్తున్న యజ్ఞ ఉత్సవ కమిటీ సభ్యులు

వనస్థలిపురంలో..

వనస్థలిపురం: విశ్వకర్మ జయంతి సందర్భంగా వనస్థలిపురంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో హయత్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, గోవిందాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వెంకటేష్‌చారి, సభ్యులు నర్సింహాచారి, నవీన్‌చారి పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ దేవాలయంలో..

లింగోజిగూడ: రంగారెడ్డి జిల్లా, ఎల్‌బీనగర్ నియోజకవర్గ యజ్ఞ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ప్రసన్నాంజనేయ దేవాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు ఉపేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సకమిటీ సభ్యులు అందోజు సత్యంచారి, నారోజు జగ్‌జీవన్ చారి, నారోజు కొండలాచారి, చెన్నోజు వెంకటేశ్‌చారి, బానాల లింగాచారి, విష్ణుచారి, షణ్ముకచారి, మల్లాచారి, సింహాద్రిచారి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం

- బాధ్యుడిని శిక్షించాలని కులసంఘాల డిమాండ్

లింగోజిగూడ: లింగోజిగూడ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహన్ని బుధవారం ఉదయం మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి ధ్వంసం చేయడంతో కలకలం రేగింది విషయం తెలుసుకున్న పలు కుల సంఘాలు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేపట్టారు.విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధ్యుడిపై కేసు నమోదు చేసి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో బేర బాలకిషన్, వెంకటరమణ, జగదీశ్, నాగరాజ్, అశోక్, పెంటయ్య, ఆనంద్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అధికారినగర్‌కు చెందిన ముఖేష్‌గా పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి స్టేషన్‌కు తరలించారు. ముఖేష్‌కు మతిస్థిమితం సరిగ్గా లేదని తల్లి పోలీసులకు తెలిపింది. గంజాయి మత్తులోనే గొడ్డలితో ధ్వంసం చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.ధ్వంసమైన విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.



విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యం (సీసీ టీవీ ఫుటేజీ)



ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

నాగోలు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నాగోలు చౌరస్తాలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంగ శ్రీకాంత్, ఐలయ్య, మల్లేష్, సంజీవరెడ్డి, పద్మారెడ్డి, బత్తుల శ్రీనివాస్, శివశంకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రావుల శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

- కొత్తపేట్ చౌరస్తాలోని భవాని మాత ఆలయంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌కుమార్, వగ్గుల సుందర్, నారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న బీజేపీ నాయకులు

మాకు న్యాయం చేయండి

డీసీపీని కలిసిన బాధితులు

నాగోలు: రియల్ ఎస్టేట్‌లో ప్రి లాంచ్ ఆఫర్లతో ప్లాట్లను ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న కృతికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుమావత్ శ్రీకాంత్, మిగతా వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు బుధవారం ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎల్‌బీనగర్ సాగర్ రింగ్ సమీపంలో దుమావత్ శ్రీకాంత్ కొంత మందిలో కలిసి కృతికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ఏర్పాటు చేశారు. సరూర్‌నగర్, బోడుప్పల్, తట్టిఅన్నారంలో ప్రాజెక్ట్‌లు ప్రారంభిస్తున్నమని ప్రీ ఆఫర్లతో అనేక మంది వద్ద భారీగా డబ్బులు వేశారు. ప్లాట్లు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. బాధితులు గతంలో ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న కృతికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుమావత్ శ్రీకాంత్‌ను ఈ నెల 11న రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో అదే కంపెనీకి చెందిన పలువురిపై పలు చీటింగ్ కేసులు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు బుధవారం సాగర్ రింగ్ రోడ్డు లోని కృతికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ వద్ద చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.



ఎల్‌బీనగర్ డీసీపీ కార్యాలయం వద్ద బాధితులు

రైతాంగ పోరాటంలో సీపీఐ పాత్ర కీలకం

మన్సూరాబాద్: భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ..హైదారాబాద్ నిజాం సంస్థానం ప్రత్యేక దేశంగా ఉన్న తరుణంలో గ్రామాల్లోని భూస్వాములు, జమీందారులు, జకీర్దారులు, రజాకారులతో వెట్టికి గురవుతూ బానిసత్వంతో విలవిలలాడుతున్న సంస్థానానికి ఆంధ్రమహాసభ ఒక దిక్సూచిని ఇచ్చిందన్నారు. రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దూం మొహినోద్దీన్ సారథ్యంలో ప్రతి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి దున్నే వాడికి భూమి కావాలి... బానిసత్వం నుంచి విముక్తి కావాలని పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ఎక్కడ నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకుంటారనే దురుద్దేశంతో వల్లభాయ్ పటేల్ మోసపూరిత చర్యలతో నిజాంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేయించాడని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవంపై బీజేపీకి సంబంధం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, రాములుగౌడ్, మర్రి శోభన్, కర్రె సుజాత, వంశీవర్ధన్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌గౌడ్, సరిత, నాగరాజు, పారిజాత, శివజ్యోతి, సుమతి, యమున పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నేతలు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్: శ్రీరామకృష్ణపురంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్, పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ పాపారావు పాల్గొని మాట్లాడారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గీత, సాయికిరణ్, కుసుమ, నాయకులు ఉపేందర్‌రెడ్డి, కాలనీవాసులు సాయికుమార్, శ్యామ్ సుందర్‌రావు, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి

నేడు రక్తదాన శిబిరం

మన్సూరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి అర్బన్‌జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎడ్ల అమరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరవుతారని కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు హాజరవ్వాలన్నారు.



స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ తరుణ్

మలక్‌పేట: ప్రధాని మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రవేశ పెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం మూసారంబాగ్ శాలివాహననగర్ యూపీహెచ్‌సీలో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన భారత్ కోసం, మహిళలు, కుటుంబాలకు సాధికారత కల్పించడం జరుగుతుందని, అభియాన్ 2025 అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందన్నారు. ప్రతీ రోజు ఒక్కో ఆసుపత్రి నుంచి ఒక్కో స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ.. రక్తహీనత, రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి రుగ్మతులకు సమగ్ర స్కానింగ్‌లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్(కమలా ఆసుపత్రి) సిబ్బంది స్వరూప రేణుక, కళావతి, మానస, ఇందిర, రెబెకా, విజయ్‌కుమార్, మధు, నరేందర్ పాల్గొన్నారు.

గోవు గరుక స్తంభం ఏర్పాటు అభినందనీయం

నాగోలు: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని శ్రీ ప్రసన్న మహంకాళి అమ్మవారి దేవాలయం బుధవారం గో సేవలో భాగంగా గోవు గరుక స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని మట్లాడారు. గోవు గరుక స్తంభం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గోమాత సేవలో అందరూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ మాడూరి వాసు గుప్తా, గుడిపాటి వేణమ్మ, పొట్టి సుదీప్నా, బలుస వాసంతి, హరి ప్రసాద్, హనుమంత్ రావు, గోపి కృష్ణ, వాసు గుప్తా పాల్గొన్నారు.



స్తంభం ప్రతిష్టాపనలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

అండగా ఉంటాం.. రక్షణ కల్పిస్తాం

నాగోలు: కాలనీలు, బస్తీల్లో ఆపద వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మహిళ పోలీసులు సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా బుధవారం మహిళాపోలీసులు సైకిళ్లపై తిరుగుతూ ప్రజలకు భరోసా కల్పించారు. మహిళలను కలుసుకుని పలు సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యంగా గృహహింస, వేధింపులు, వీధుల్లో అవాంఛనీయ ప్రవర్తన, మద్యంమత్తులో అల్లర్లు వంటి సమస్యలపై మహిళలకు అవగాహన కల్పించారు. మీకు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. చిన్నారులు, బాలికలపై జరిగే వేధింపులు, దాడులు జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.



సైకిళ్లపై వెళ్లి భరోసా కల్పిస్తున్న పోలీసులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న లచ్చిరెడ్డి



జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



దిల్‌సుఖ్‌నగర్‌లో..

హైదరాబాద్ సంస్థానం విలీనమైన వేళ..

సెప్టెంబర్ 17న దేశంలో హైదరాబాద్ విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాలను రెపరెపలాడించారు. బుధవారం ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వివిధ పార్టీల ఆధ్వర్యంలో జెండాలను ఎగరవేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవమంటూ బీజేపీ, ప్రజాపాలన దినోత్సవమంటూ కాంగ్రెస్ నాయకులు జెండాలను ఎగరవేశారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



మన్సూరాబాద్ చౌరస్తాలో జానకీరామ్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి



బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సామ రంగారెడ్డి



సైదాబాద్‌లో జాతీయ జెండా ఎగుర వేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి



జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ నాయకులు



మోహన్‌నగర్‌లో యాశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో..



నాగోలులో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్



కొత్తపేట్‌లో జాతీయ జెండా ఎగరవేసిన కార్పొరేటర్ పవన్‌కుమార్